JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 31-07-2026

Medchal - Malkajgiri | Friday [illegible]07-2026

Follow: jayabherinews

సంపుటి : 03 | సంచిక : 60

పేజీలు : 8 | వెల : 5

Vol. 03 | Issue 60 | Pages : 8 | ₹: 5



విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com




## భారీగా పెరిగిన బియ్యం ధరలు

- మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి
- ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం

3 లో



2 లో

- ఒక్కో విద్యార్థిపై రూ. 1.08 లక్షలు ప్రభుత్వం ఖర్చుచేస్తోంది
- ఎంత నాణ్యమైన విద్యను అందించాలన్నది ఉపాధ్యాయులు ఆలోచించాలి
- ప్రభుత్వ విద్యను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలను అందించడం, ప్రతి ఉపాధ్యాయుడిని మార్పుకు మార్గదర్శిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

## విద్యతోపాటు క్రమశిక్షణ ఉంటేనే..

# జీవితంలో రాణిస్తారు

**జయభేరి, హైదరాబాద్ :**

మారుతున్న కాలానికి అనుగుణంగా నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అభ్యసించిన తర్వాత విద్యార్థులను స్కిల్స్ వైపు షిఫ్ట్ చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాబోవు తరాల భవిష్యత్తును మార్చేందుకు, విద్యా రంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పనిచేద్దామని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. "టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్" లో భాగంగా ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యా అధ్యయన పర్యటన పూర్తి చేసుకున్న ప్రతినిధులతో హైదరాబాద్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ దాశరథి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. "12వ తరగతి వచ్చేసరికి మన విద్యార్థులకు ప్రపంచం పట్ల సంపూర్ణమైన అవగాహన ఉండాలి. వారిని ఆ విధంగా తీర్చిదిద్దడంలో ప్రధాన బాధ్యత అధ్యాపకులదే. ఉపాధ్యాయుల సమస్యలు మాకు వదిలేయండి. మీరు అడగకుండానే మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.." అని ఉపాధ్యాయ సంఘాలను కోరారు. "ప్రపంచ దేశాలు మనవైపు చేసేలా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుదాం. ఐదేళ్లు సమాజం కోసం, తరాల భవిష్యత్తును మార్చేందుకు ప్రతిజ్ఞ తీసుకోండి. దేశానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పనిచేయండి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంకా ఏం చేయాలో మీరే సూచనలివ్వండని అన్నారు.

"వచ్చే విద్యా సంవత్సరానికి ఏం చేస్తే బాగుంటుందో డిసెంబరులోగా నివేదిక రూపొందించాలి. ప్రతీ మండలాన్ని ఒక క్లస్టర్గా ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేయండి. విద్యతోపాటు క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణిస్తారు. మీరు ఏది అడగాల్సిన పనిలేదు. మీ బదిలీలు, మీ ప్రమోషన్స్ మీ ఇంటికి పంపించాం. డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలను కేవలం 55 రోజుల్లో భర్తీ చేశాం. ఈ ప్రభుత్వం మీది. మీ కోసం పని చేస్తుంది. మీ సమస్యలను పరిష్కరించే పూచీ నాది. ఉపాధ్యాయ సంఘాలు పిల్లల సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడాలి. వచ్చే ఐదేళ్లలో ఈ విద్యా విధానాన్ని మారుస్తాం" అని పేర్కొన్నారు.

## రాజ్యసభలో పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు ఆమోదం

- పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026ను కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ప్రవేశ పెట్టారు
- పేపర్ లీకేజీల పట్ల తమ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 30 :**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు, 2026ను కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వారిని ఏమాత్రం సహించబోమని, పేపర్ లీకేజీల పట్ల తమ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత ప్రయోజనాలను కాపాడటంలో ...మిగతాది 2 లో

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసర పరిస్థితుల్లో లేదా ట్రాఫిక్ సహాయం కోసం ప్రజలు డయల్ 100ను సంప్రదించాలి
- పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్



2 లో

**జయభేరి, హైదరాబాద్ :**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్, సూచించారు. వాతావరణ కేంద్రం విడుదల చేసే సమాచారాన్ని, హెచ్చరికలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ, వర్ష సూచనల ఆధారంగా తమ రోజువారీ ప్రయాణాలను ముందస్తుగా ప్లాన్ చేసుకోవడం మంచిదని ఆయన చెప్పారు. వర్షాల నేపథ్యంలో గురువారం పంజాగుట్ట, ఖైరతాబాద్ జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలను, రోడ్డుపై ట్రాఫిక్ పరిస్థితులను సీపీ స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.

## నిండుకుండలా కడెం

- 9 గేట్లు ఎత్తివేత..
- పరిశీలించిన ఎస్పీ!



**జయభేరి, కడెం :**

నిర్మల్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టులోకి వరద ప్రవాహం భారీగా పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ప్రాజెక్టుకు సంబంధించిన 9 గేట్లను ఎత్తివేసి, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుని ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు. అక్కడ క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను, వరద ఉధృతిని ఆమె పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి ప్రస్తుత నీటి మట్టం, వరద ప్రవాహం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు, పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు కీలక సూచనలు చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రాజెక్టు సమీపంలోకి ఎవరూ వెళ్లకూడదని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## ప్రజా పాలన అంటేనే..

# అభివృద్ధికి చిరునామా..!

- గత ప్రభుత్వం అప్పులు చేస్తే.. మా ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నాం
- ఉప్పల్ నియోజకవర్గంలో రూ.76.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**జయభేరి, ఉప్పల్, జూలై 30 :**

ఉప్పల్, రామంతాపూర్, చిల్కానగర్ లలో అరవై కోట్ల ప్రభుత్వ నిధులతో.. హనుమాన్ వ్యాయమశాల, ఉప్పల్ బస్సు స్టేషన్ ఆధునికరణ.. రోడ్లు అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసారు. మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో మెట్రో సెకండ్ ఫేస్ చేయలేదని, కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోవడం బాధాకరం. నగర ప్రజలు ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతాయని అన్నారు. మెట్రో పేస్ 2 కోసం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అప్పులే చేసిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అప్పులు తీర్చుకుంటూ మరో వైపు అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీలలో రూ.76.46 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ...మిగతాది 2 లో

## ఏపీలో కొత్త పథకం అమలు

- నేతన్న సేవలో పథకం కింద రూ.25వేలు సాయం
- నేతన్న సేవలో పథకానికి 51,952 మంది అర్హులు



**జయభేరి, విజయవాడ, జూలై 30 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు నేతన్నల సేవలో పథకాన్ని తీసుకొచ్చింది. ఆగస్టు 7న ఈ కొత్త పథకాన్ని అమలు ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సవరణ బిల్లుకు ఆమోదం

ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లూ ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడంలో ప్రధానమంత్రి ఏమాత్రం జాప్యం చేయలేదని కేంద్రమంత్రి వెల్లడించారు. ఈ సవరణ బిల్లు నిబంధనల ప్రకారం, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఒకవేళ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే, కనీస శిక్షను ఏడేళ్లకు పెంచడంతో పాటు జరిమానాను రూ. 10 కోట్ల వరకు విధించేలా ప్రతిపాదించారు. దర్యాప్తును రెండు నెలల్లో పూర్తి చేసి, ఛార్జిషీట్ దాఖలు చేసిన మూడు నెలల లోపు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ ముగించాలని ఈ బిల్లు నిర్దేశిస్తోంది. బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నీట్ పేపర్ లీక్ అనంతరం ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, తద్వారా ప్రధానమంత్రి మోదీ కుర్చీని కాపాడారని ఖర్గే వ్యాఖ్యానించారు.

## జీవితంలో రాణిస్తారు

"గడిచిన 25 ఏళ్లుగా అమెరికా వైపు చూశాం. చాలా నేర్చుకున్నాం. చాలా గుర్తింపు వచ్చింది. కానీ అమెరికా అంతగా గుర్తింపునిచ్చే దేశం కాదు. ఇప్పుడు మనం ఫోకస్ను షిఫ్ట్ చేయాలి. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్, చైనా లాంటి దేశాలపైన దృష్టి సారించాలి. ఆ దేశాల్లో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయి" అని చెప్పారు. "వైట్ కాలర్ జాబ్స్ను రిప్లేస్ చేయాలంటే బ్లూ కాలర్ ఉద్యోగాలపై దృష్టి సారించాలి. విద్య, భాష ప్రావీణ్యం కమ్యునికేషన్కు ఉపయోగపడుతుంది. జర్మనీ, జపాన్, కొరియా లాంటి దేశాల్లో భాష కొంచెంగా తెలిసినా స్కిల్స్ ఉంటే లక్షలాది రూపాయల జీతాలతో ఉద్యోగాలు కల్పించడానికి ఆ దేశాలు ఎదురుచూస్తున్నాయి" అని వివరించారు. "ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డు, అసైన్డ్ భూములు.. ఇలాంటి సంక్షేమ పథకాల వల్ల జీవితంలో సమూలమైన మార్పులు వస్తాయని నేను ఆశించడం లేదు. అవన్నీ ప్రభుత్వం చేయాల్సిందే. చేస్తుంది. ప్రభుత్వ ఆదాయం పెంచాలి. పేదలకు పంచాలి అనేది మా ఆలోచనే. కానీ ప్రతి తరానికి ఇదే చేయాల్సిన పరిస్థితి. ఒక తరంలో నేను ఒక డాక్టర్ను, ఇంజనీర్ను తయారు చేస్తే భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వం వైపు చూడకుండా, ఈ సమాజంలో వాళ్లను సొంత కాళ్ల మీద నిలబెట్టగలిగిన పరిస్థితి వస్తుంది. ఆ నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయుల దగ్గరనే ఉంది" అని చెప్పారు. "విద్య రంగంపై బడ్జెట్లో దాదాపు 9 శాతం కేటాయించాం. తెలంగాణలో దాదాపు 27.50 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, ఒక్కో విద్యార్థిపై రూ. 1.08 లక్షలు ప్రభుత్వం ఖర్చుచేస్తోంది. ఇంత ఖర్చు చేస్తున్నప్పుడు ఆ పిల్లలకు ఎంత నాణ్యమైన విద్యను అందించాలన్నది ఉపాధ్యాయులు ఆలోచన చేయాలి" అని కోరారు. "గడిచిన మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరిగాయి. ఈ విద్యా సంవత్సరం లక్షకు పైగా చేరారు. మీరు రెండేళ్లు కష్టపడితే దేశంలో 28వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు 18 స్థానానికి చేరింది. 2023 డిసెంబర్కు ముందు కూడా ఇప్పుడున్న ఉపాధ్యాయులే ఉన్నారు. 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏడాది ఎందుకు ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల సంఖ్య తగ్గింది? 2024 నుండి ఎందుకు పెరుగుతుంది? పొలిటికల్ ఎగ్జిక్యూటివ్స్ ఫోకస్ దేనిపైన ఉంటుందో యంత్రాంగం ఫోకస్ కూడా దానిపైనే ఉంటుంది" అని అన్నారు.

"కొందరు విద్యా మంత్రి తప్పుకోవాలని, దిగిపోవాలని మాట్లాడుతున్నారు. టీమ్ లీడర్గా నేను విద్య మీద ఫోకస్ పెట్టాను. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ప్రవేశపెట్టాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్ఫాస్ట్ అమలు చేశాం. 14 ఏళ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు లేకపోతే 23 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా 30 వేల మందికి పైగా టీచర్లను బదిలీ చేశాం. ఇవన్నీ చేసినందుకు దిగిపోవాలా" అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి ముందు ఫిన్లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి వీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

నగరంలో వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు పోలీసు శాఖ.. జీహెచ్ఎంసీ సహా ఇతర అన్ని ప్రభుత్వ విభాగాలతో పూర్తి సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో తెరిచి ఉన్న మ్యాన్హోళ్లు, తెగిపడిన విద్యుత్ వైర్లు, స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. నీరు ఎక్కువగా నిలిచే లోతట్టు ప్రాంతాలు, ఫ్లైఓవర్ల వద్ద వాహనదారులు వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. వాతావరణ కేంద్రం రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోందని, ఈ నేపథ్యంలోఅత్యవసరమైతే తప్ప వర్షం పడుతున్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా ట్రాఫిక్ సహాయం కోసం ప్రజలు డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం నగర ట్రాఫిక్ పోలీసు విభాగం ఎప్పటికప్పుడు సోషల్ మీడియా, ఇతర మీడియా ద్వారా విడుదల చేసే అడ్వైజరీలను ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో కొత్త పథకం అమలు

చేయాలని నిర్ణయం తీసుకోగా.. తాజాగా ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. నేతన్న సేవలో పథకం కింద అర్హత కలిగిన చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25,000 చొప్పున బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనుంది. చేనేత కార్మికులు, మగ్గాల సంఖ్యతో సంబంధం లేకుండా అర్హత ఉంటే చాలు.. ప్రతి కుటుంబానికి ఈ సాయం అందించాలని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా నేతన్న సేవలో పథకానికి 51,952 మంది అర్హులున్నట్లు ప్రభుత్వం తేల్చింది. రాష్ట్రవ్యాప్తంగా చేనేత మగ్గం ఉన్న కుటుంబపెద్దకు నేతన్న సేవలో పథకం కింద రూ.25వేలు ఆర్థికసాయం అందిస్తారు. ప్రస్తుతం నేత వృత్తిలో కొనసాగుతూ.. దారిద్ర్య రేఖ కింద ఉన్న కుటుంబం ఈ పథకానికి అర్హులు. అలాగే చేనేత కార్మికులు చేనేతశాఖ డేటాబేస్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ అధికారులు.. ఈ పథకానికి సంబంధించిన అర్హుల ఎంపిక, ఎప్పటికప్పుడు కొత్తవారిని చేర్చడం, జాబితాలోని తప్పులను సరిదిద్దుతారు. అంతేకాదు నేతన్న సేవలో పథకం అమలులో పారదర్శకత, సామాజిక తనిఖీ కోసం అర్హుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శిస్తారు.. అనంతరం జిల్లా కలెక్టర్ల ఆమోదంతో అర్హుల జాబితాలు సిద్ధం చేస్తారు. ఈ ఏడాది చేనేత కార్మికుల ఉచిత విద్యుత్ పథకానికి ఎంపిక చేసిన అర్హుల జాబితానే నేతన్న సేవలో పథకానికి ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తండా చేనేత కార్మికులు పవర్‌లూమ్ రంగంతో పోటీ పడేలా బలోపేతం చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. నేతన్నలు వారికి అవసరమైన నూలు కొనుగోలు, మగ్గాల మార్పిడి, మగ్గాల మరమ్మతులు, రంగులు కొనుగోలుకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. చేనేతలకు 200 యూనిట్లు.. పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నారు.. ఏప్రిల్ 1 నుంచి పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ ఉచిత విద్యుత్ అమలుతో చేనేత కార్మికులకు ఏటా రూ.8,640, మర మగ్గాలకు రూ.21,600 వరకు ఆదా అవుతోంది. అలాగే ఏపీ ప్రభుత్వంపై ఏడాదికి దాదాపు రూ.150 కోట్ల భారం పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్ పథకం కింద మొత్తం 1.04 లక్షల చేనేత కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయి. చేనేత కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంఈపెహచాన్ కార్డును ఇస్తున్నారు. వాట్సాప్ ద్వారా ఈపెహచాన్ కార్డును పొందస్తు. వాట్సాప్ ద్వారా 'http://tricorniotec.com/webapp/handloom/home' లింక్‌లోకి వెళ్లి.. అక్కడ అవసరమైన వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం విజయవాడలోని చేనేత సేవాకేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో వాటిని పరిశీలించి ఆమోదిస్తారు.

# ఉద్యోగులలో ఎఫర్ట్ రిసెషన్



ముఖ్యంగా యువ ఉద్యోగులు పనిపై తమ దృక్పథాన్ని మార్చుకుంటుండగా, కృత్రిమ మేధస్సు ఉద్యోగ ప్రపంచాన్ని వేగంగా ప్రభావితం చేస్తోంది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా 2026 తాజా అధ్యయనం ప్రకారం భారతీయ సంస్థల్లో 'ఎఫర్ట్ రిసెషన్ అనే కొత్త ధోరణి కనిపిస్తోంది. అంటే ఉద్యోగులు తమ విధుల్లో భాగం కాని అదనపు బాధ్యతలు స్వచ్ఛందంగా తీసుకోవడానికి ఆసక్తి చూపడం తగ్గుతోందని నివేదిక వెల్లడించింది.దేశవ్యాప్తంగా సర్వే చేసిన 380 సంస్థల్లో 240 సంస్థలు (63%), గత ఏడాదితో పోలిస్తే ఉద్యోగుల అదనపు కృషి తగ్గిందని తెలిపాయి. సగటున ఈ తగ్గుదల 5 శాతంగా నమోదైంది. నివేదిక ప్రకారం, ఉద్యోగులు ఎవరూ చెప్పకుండానే ఆలస్యంగా పనిచేయడం, తమ బాధ్యతలకు అతీతంగా సమస్యలను పరిష్కరించడం, స్వచ్ఛందంగా అదనపు బాధ్యతలు స్వీకరించడం వంటి అంశాలనే 'డిస్క్రెషనరీ ఎఫర్ట్'గా నిర్వచించారు. ప్రస్తుతం భారత ఉద్యోగుల్లో జెన్ జీవాటా 26 శాతానికి చేరుకుంది. ఇది 2023తో పోలిస్తే దాదాపు రెండింతలు. ఈ తరం ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేయడం కంటే పనివ్యక్తిగత జీవితం సమతుల్యత, అనువైన పని విధానం, నిరంతర నైపుణ్యాభివృద్ధి, కెరీర్ పురోగతి, అర్థవంతమైన పని, మానసిక ఆరోగ్యం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో AI ప్రభావంతో ఉత్పాదకతను కొలిచే విధానంలో కూడా మార్పులు వస్తున్నాయి. అయితే తాజా నివేదిక ప్రకారం ఉద్యోగుల అదనపు కృషి తగ్గుదల అన్ని రంగాల్లో ఒకేలా ఉండటం లేదు. రిటైల్ రంగంలో 88%, ఐటీ మరియు ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో 77%, నిర్మాణం, రియల్ ఎస్టేట్‌లో 71%తయారీ (మాన్యుఫ్యాక్చరింగ్)లోకేవలం 44% తగ్గుదల నమోదైందని తెలిపాయి.ఉద్యోగులు తమ నాయకులు తమ సంక్షేమాన్ని నిజంగా పట్టించుకుంటున్నారని భావిస్తే 99 శాతం మంది అదనపు కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారని అధ్యయనం తెలిపింది. అదే నాయకత్వంపై నమ్మకం లేకపోతే ఈ సంఖ్య 29 శాతానికి పడిపోతోంది. అలాగే నాయకులు స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటే 98 శాతం మంది ఉద్యోగులు అదనపు బాధ్యతలు తీసుకుంటారని, అలాంటి నాయకత్వం లేకపోతే ఈ సంఖ్య 32 శాతానికి మాత్రమే పరిమితమవుతుందని నివేదిక వెల్లడించింది. ఉద్యోగులు తమ నాయకులు తమ సంక్షేమాన్ని నిజంగా పట్టించుకుంటున్నారని భావిస్తే 99 శాతం మంది అదనపు కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారని అధ్యయనం తెలిపింది. అదే నాయకత్వంపై నమ్మకం లేకపోతే ఈ సంఖ్య 29 శాతానికి పడిపోతోంది. అలాగే నాయకులు స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటే 98 శాతం మంది ఉద్యోగులు అదనపు బాధ్యతలు తీసుకుంటారని, అలాంటి నాయకత్వం లేకపోతే ఈ సంఖ్య 32 శాతానికి మాత్రమే పరిమితమవుతుందని నివేదిక వెల్లడించింది.దట్ కల్చర్ థింగ్ సంస్థకు చెందిన ఆర్గనైజేషనల్ సైకాలజిస్ట్ గుర్లీన్ బరువా అభిప్రాయం ప్రకారం ఇది పని పట్ల నిబద్ధత తగ్గిపోవడం కాదని, పనిని చూసే విధానం మారుతున్న సంకేతమని పేర్కొన్నారు. పని పట్ల నిబద్ధత అంటే కేవలం ఎక్కువ గంటలు పనిచేయడం లేదా ఎప్పుడూ బిజీగా కనిపించడం మాత్రమే కాదు. సమస్యలను సమర్థంగా పరిష్కరించడం, నాణ్యమైన ఫలితాలు ఇవ్వడం, బృందంతో సమన్వయంగా పనిచేయడం కూడా నిజమైన వర్క్ ఎథిక్‌లో భాగమే అని ఆమె చెప్పారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం AI కారణంగా ఉద్యోగాల స్వరూపం మారుతోంది. ముఖ్యంగా ప్రారంభ స్థాయి ఉద్యోగాల్లో గంటల కొద్దీ పనిచేయడం కంటే సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, సాంకేతికతను సమర్థంగా వినియోగించడం కీలకంగా మారుతోంది. అలాగే వర్క్ ఫ్రం హోమ్, హైబ్రిడ్ వర్క్, మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన కారణంగా ఉద్యోగులు తమ వ్యక్తిగత సమయానికి ఎక్కువ విలువ ఇస్తున్నారు. నేటి ఉద్యోగులు అదనపు కృషి చేయడానికి సిద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కృషికి స్పష్టమైన ఉద్దేశం, గుర్తింపు, విశ్వాసం, అర్థవంతమైన పని ఉంటేనే ముందుకు వస్తున్నారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఐఏఎస్ సాధించిన సింగరేణి కార్మికుడి బిడ్డ!



✍ మేరుగు రాజయ్య
దుద్దెనపల్లి, సైదాపూర్
9441 440 791

✍ జయభేరి, పెద్దపల్లి జిల్లా :



సింగరేణి పేరెన్నిక ప్రభుత్వ సంస్థ 137 ఏండ్లుగా అభివృద్ధికి తోడ్పడుతుంది. ఉపాధికి కొంగు బంగారమైంది. సామాజిక అభివృద్ధికి తోడై నిలుస్తుంది. ప్రజాస్వామ్య పోరాటాలకు రాజకీయ గురువైయింది. పాలకులు, పెట్టుబడి ఆశించిన ఉత్పత్తి ఉత్పాదకతలో రారాజైయింది. కరంటు వెలుగులకు, చిన్న, పెద్ద పరిశ్రమలకు ఇంధనమైంది. ప్రకటించిన లెక్కల ప్రకారం 2014-2015 ఆర్థిక సంవత్సరం నుండి 2023-2024 ఆర్థిక సంవత్సరం వరకు రాయల్టీ యితరాత్ర పన్నుల పేర కేంద్ర ప్రభుత్వానికి రూ.30,395.55 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.27,266.04 కోట్లు, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.0.02 కోట్లు, 2019-2020 ఆర్థిక సంవత్సరం నుండి 2023-2024 వరకు సామాజిక అభివృద్ధి నిర్వహణకు రూ.3,016 కోట్లు సింగరేణి కంపెనీ చెల్లించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ. 500 కోట్లు, యూనియన్ పబ్లిక్ కమీషన్ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఎక్కువ మంది ర్యాంకులను సాధించడానికి "రాజీవ్ గాంధీ అభయ హస్తం" పేర రూ.500 కోట్లు కేటాయించారు. ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత పొంది మెయిన్స్ కు హాజరయ్యే విద్యార్థుల కోచింగ్ కు ఖర్చు పెడుచున్నారు. అందుకే ప్రభుత్వ పరిశ్రమలకు ప్రజాలక్ష్యం ఉంటుంది. ముందు తరాలకు భవిష్యత్తును ఇస్తుంది. సంపద వికేంద్రీకరణ జరిగి కార్మికులకు, ఉద్యోగులకు మెరుగైన వేతన భత్యాలు చెల్లింపు జరిగి సామాజిక అభివృద్ధి జరుగుతుంది. ప్రైవేటు గుత్తాధిపత్యం నిలువరించబడి ధరల స్థిరీకరణ సాగుతుంది. కాని పాలకులు మాత్రం ప్రభుత్వ పరిశ్రమలను పుట్టుక, చావులతోని ఉపమానం చేస్తున్నారు. "హమరే దేశ్ మే పి.ఎస్.యు (పబ్లిక్ సెక్టార్ యూనిట్స్) కాజన్మ్ హోతా హై, ఓ మరణే కే లీయే హోతా హై, యే బూలే నహి కిసీకా బాల్ మృత్యు హో జాత హై, కిసీకా యువ హో నే కే బాద్ మృత్యు హోత హై, కోయి ఏక్ పరివార్ కో డుబోకే మర్ తా హై, తో పచ్చాస్ పరివార్ కా డుబోకే మర్ తా హై, లేకిన్ మర్ ణా తై హై, ఏక్ తో యే స్థితి హై, అబ్ ఇస్ కే రాస్తే ఖోజే గయే, తో క్యా రాస్తే ఖోజే గయే? యాతో బంద్ కర్ దో, యాతో ప్రైవేటైజ్ కర్ దో, దో రాస్తే ఖోజే గయే!

జన్మనిచ్చిన తల్లి లాగా ఉపాధిని ఇచ్చిన సింగరేణి కంపెనీని కూడా తల్లిగా అభిమానిస్తారు. తల్లి ఒడిలో పెరిగినట్టుగా మూడు తరాల కుటుంబాలు బొగ్గు ఉత్పత్తిలో పాల్గొన్నారు. కార్మికుల పిల్లలు కూడా ఉన్నత విద్యలో, వివిధ రంగాలలో రాణించి వృద్ధిలోకి వచ్చారు. తండ్రుల నుండి వచ్చిన వృత్తి నిబద్ధతను వారసత్వంగా తమ వ్యాపకాల్లో పాటించుచున్నారు. ఈ మధ్య వెల్లడైన సివిల్ సర్వీసు ఫలితాలలో సింగరేణి కార్మికుడి కూతురు గుడెల్లి సృజన ఆల్ ఇండియాలో 55వ, ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందుతుంది. తండ్రి గుడెల్లి రాజేశం రామగుండం ఏరియా 3 లోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ 1 లో జనరల్ అసిస్టెంట్ కాగా తల్లి రాణి గృహిణి. వీరిది పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత పన్నూరు గ్రామం. ముగ్గురు సంతానంలో సృజన కూతురు కాగా అన్న రవి తేజ బిటెక్ గ్రాడ్యుయేట్ గా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి సినిమా ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్ గా వెలుగొందుతున్నాడు. తమ్ముడు విష్ణు తేజ ఒడిశా ఎన్ఐటి (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో అభ్యసించి ఉద్యోగం చేస్తున్నాడు. ఇక గుడెల్లి సృజన మంథని జెఎన్టీయు (జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ)లో బిటెక్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది. సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని కాదని సివిల్స్ లక్ష్యంగా చదివింది. గ్రూప్ 1 లో 35వ, ర్యాంకు సాధించి డిఎస్పి (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్)గా హైదరాబాద్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ చేస్తుంది. ఈ సమయంలోనే వెల్లడైన "ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఫలితాల్లో 55వ, ర్యాంక్ ను సాధించింది. ఐఏఎస్ (ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్)లో జాయిన్ కాబోతుంది. ఐఏఎస్ అంటే శాశ్వత ప్రభుత్వ యంత్రాంగంలో కార్యనిర్వాక అధికారిగా, పాలనాధికారిగా, న్యాయాధికారిగా విధులను నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసి ప్రజాస్వామ్య ఉన్నతిని ఎలుగెత్తే ఉద్యోగం. గుడెల్లి సృజన కూడా ఉన్నతమైన, ఆదర్శవంతమైన ప్రభుత్వ పాలనాధికారిగా రాణించాలని, పేరు తెచ్చుకోవాలని సింగరేణి కార్మికులు కోరుకుంటున్నారు.

## అభివృద్ధికి చిరునామా..!

మందుముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన పనుల వివరాలు.. రూ. 42 లక్షలతో రామంతాపూర్ చిన్న చెరువు సమీపంలోని భజరంగ్ వ్యాయామశాల వద్ద గ్రౌండ్ ఫ్లోర్ విస్తరణ, బోర్‌వెల్ తవ్వకం పనులు. రూ. 48 లక్షలతో భజరంగ్ వ్యాయామశాలకు ఆధునిక జిమ్ పరికరాల ఏర్పాటు. రూ. 5.80 కోట్లతో ఉప్పల్ భగాయత్ ఫేజ్ 1, రోడ్ నెం. 48 నుండి మూసీ నది వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు. రూ.3 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 55లో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు. రూ.5 కోట్లతో భగాయత్ కమాన్ నుండి రోడ్ నెం. 44 వరకు ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు. రూ.5.80 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 44 నుండి నాలా వరకు ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు. రూ. 5.80కోట్లతో రోడ్ నెం. 22లో ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు. రూ.3 కోట్లతో ఉప్పల్ భగాయత్ ఫేజ్ 2 రోడ్ నెం. 6లో ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు. రూ.5.50 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 48, 22, 55 మరియు ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌ల అభివృద్ధి పనులు. రూ. 4.95 కోట్లతో ఉప్పల్ భగాయత్ లో మల్టీ స్పోర్ట్స్ అరేనా నిర్మాణ పనులు. రూ. 1.12 కోట్లతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీ, గణేష్ నగర్‌లో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతులు పనులు. రూ. 61 లక్షలతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్ల మరమ్మతు పనులు. రూ. 3.20 కోట్లతో ఉప్పల్ ఎక్స్ రోడ్ బస్ స్టాప్‌ను వి.టి. కమాన్ వద్ద ఉప్పల్ బస్ స్టాండ్‌కు తరలించేందుకు అదనపు డ్రైవ్‌వేలు తదితర పనులు. రూ.1.38 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేజ్-Iలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.1.90 కోట్లతో బాలకృష్ణ నగర్ ఫేజ్-II (ప్రధాన రహదారులు)లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.1.08 కోట్లతో బాలకృష్ణ నగర్ ఫేజ్-II (అంతర్గత రహదారులు)లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.1.68 కోట్లతో బాలకృష్ణ నగర్ ఫేజ్-IIIలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.90.50 లక్షలతో లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.93.50 లక్షలతో రవీందర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ. 1.08 కోట్లతో కుర్మా నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.25 లక్షలతో అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ. 1.37 కోట్లతో సత్య నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.1.98 కోట్లతో సబేరా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ. 80 లక్షలతో గణేష్ఆలయం వద్ద రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణ పనులు. బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని గౌడ్స్ శ్మశానవాటికలో రూ.45 లక్షలతో దహన వేదిక, కట్టెల గది, మరుగుదొడ్ల మరమ్మతు పనులు. జహీద్ నగర్‌లో రూ.54 లక్షలతో సీసీ రోడ్ల మరమ్మతు పనులు. ఇందిరానగర్‌లో రూ.26 లక్షలతో బాబా కిరాణా స్టోర్ నుంచి ప్రమోద్ ప్లాస్టిక్ షాప్ వరకు సీసీ రోడ్డు మరమ్మతు పనులు. విశ్వకర్మ శ్మశానవాటికలో రూ.5 లక్షలతో అభివృద్ధి పనులు. రూ.35 లక్షలతో చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బొడ్రాయి ప్రాంతంలో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతు పనులు. రూ.48 లక్షలతో చిలుకానగర్ డివిజన్ పరిధిలోని న్యూ రామ్‌నగర్ కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతు పనులు. రూ.30 లక్షలతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎదురుగా ఉన్న వీధిలో వర్షపు నీటి కాలువ (SW డ్రెయిన్) పునర్నిర్మాణ పనులు. రూ.70 లక్షలతో కుషాయిగూడ డివిజన్ పరిధిలోని కాప్రా నాలాపై జమ్మిగడ్డ వద్ద ఉన్న పాత ఆర్‌ఆర్ కల్వర్టు స్థానంలో ఆర్‌సీసీ రోడ్ క్రాసింగ్ కల్వర్టు నిర్మాణం, బలోపేతం, విస్తరణ పనులు. రూ.60 లక్షలతో ద్వారకాపురి వద్ద ఉన్న పాత ఆర్‌ఆర్ కల్వర్టు స్థానంలో ఆర్‌సీసీ రోడ్ క్రాసింగ్ కల్వర్టు నిర్మాణం, బలోపేతం, విస్తరణ పనులు. రూ.45 లక్షలతో వాసవి శివనగర్‌లో అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. రూ.1.98 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిల్వర్ ఓక్ బంగ్లాల అవుట్‌లెట్ నుంచి చిన్న చర్లపల్లి కల్వర్టు వద్ద నాలా వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు. రూ.1.98 లక్షలతో ఈసీ నగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి జెన్ గార్డెన్ పార్కు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు. రూ.47 లక్షలతో ఈసీ నగర్‌లో ప్లాట్ నెం.163 (గణేష్ దేవాలయం) నుంచి రైల్ విహార్ కాలనీ వరకు 450 మి.మీ. వ్యాసం గల RCC NP3 పైప్‌లైన్ ఏర్పాటు పనులు. రూ.66 లక్షలతో చర్లపల్లి చెరువు అవుట్‌లెట్ నుంచి సిల్వర్ ఓక్ బంగ్లాల వరకు 600 మి.మీ. వ్యాసం గల RCC NP3 పైప్‌లైన్ ఏర్పాటు పనులు. రూ.35 లక్షలతో నేతాజీ నగర్‌లో హెచ్.నెం.2390/47 నుంచి హెచ్.నెం.2389/62 వరకు, అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు. వంపుగూడ డివిజన్ పరిధిలోని వంపుగూడ నాలా నుంచి వంపుగూడ గ్రామం, సాకేత్ మిథిలా వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణం - రూ. 170.00 లక్షలు. రూ.2 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని డీఎల్‌ఆర్ ఎన్‌క్లేవ్ నుంచి కందిగూడ ఎక్స్ రోడ్డు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు. రూ.1.85 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని కల్లు కాంపౌండ్ వద్ద ఉన్న డ్రెయిన్ నుంచి ఎల్లారెడ్డిగూడ ఎక్స్ రోడ్డు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు. రూ.1.38 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని ఆర్‌కే ఎన్‌క్లేవ్ వద్ద ఉన్న డ్రెయిన్ నుంచి సీడీఎంఏ కాంపౌండ్ గోడ వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు. రూ.1.85 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని అశోక్ కాలనీ నాలా నుంచి విజయ హైస్కూల్ వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ల అధ్యక్షులు ,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు

- మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి
- ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం

జయభేరి, హైదరాబాద్, జులై 30 :



తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే,.. ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం.. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అయితే ధరల పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రం ప్రకారం.. భౌగోళికరాజకీయ అనిశ్చితులు, ఎరువులుఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న రోజుల్లో బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్చరించింది. ప్రస్తుతానికి మార్కెట్‌లో ధాన్యపు నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బియ్యం వ్యాపారాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని తాజా పాలసీ పత్రంలో స్పష్టం చేశారు. సెంటర్ ఫౌండింగ్ డైరెక్టర్ సమరేందు మొహంతి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఆసియాలోని ప్రధాన వరి సాగు ప్రాంతాలపై ఎల్ నినో ప్రభావం పడితే, దిగుమతి చేసుకునే దేశాలు ముందుగానే నిల్వలు పెంచుకోవడానికి మొగ్గు చూపుతాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ఉత్పత్తి స్థిరంగా ఉండి, ప్రభుత్వాలు ఎగుమతి ఆంక్షలు విధించకపోతే, ఆందోళన కొనుగోళ్లు లేకపోతే ధరలు కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెరుగుతాయన్నారు. మధ్యస్థ ఉత్పత్తి నష్టాలు, ఆగ్నేయాసియా దేశాలు ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు పెంచుకోవడం వల్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు ఎగిసే అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన ఉత్పత్తి నష్టాలు, విస్తృతమైన ఎగుమతి నిషేధాలు, పానిక్ బైయింగ్ చోటు చేసుకుంటే మాత్రం గ్లోబల్ మార్కెట్‌లో బియ్యం ధరలు ఇప్పుడున్న ధరలకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రపంచ బియ్యం మార్కెట్‌ను స్థిరీకరించడంలో భారత్ పాత్ర అత్యంత కీలమని అధ్యయనం స్పష్టం చేసింది. ఉత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆహార ధాన్యాల నిల్వల్లో భారత్ అగ్రగామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే, దేశీయ అవసరాలరీత్యా భారత్ మళ్లీ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే.. అది అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుందని హెచ్చరించారు. ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం, పారదర్శకమైన వాణిజ్య విధానాలు, ఎప్పటికప్పుడు సరైన మార్కెట్ సమాచారం అందుబాటులో ఉండటం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్న తరుణంలో ఇప్పుడు బియ్యం ధరలు కూడా పెరిగితే సామాన్యుల జీవనం కష్టతరమవుతుందని అంటున్నారు. ఇలా అయితే జీవించటం కష్టమేనని అంటున్నారు.పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 1020 శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో.. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 3050 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలు కొనసాగితే వినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## నారసింహుడిని దర్శించుకున్న వనమములై పీఠాధిపతి

జయభేరి, యాదగిరిగుట్ట, జులై 30 :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని వనమములై పీఠాధిపతి మధురకవి వనమములై జీయర్ స్వామి దర్శించుకున్నారు. గురువారం యాదగిరి గుట్టకు వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ ఆయనకు స్వామి వారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.

## యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడాలి



జయభేరి, యాదగిరిగుట్ట, జులై 30 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగే ఏఐవైఎఫ్ యువజన ప్రదర్శన బహిరంగ సభ, తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్‌ను గురువారం గోద శ్రీరాములు ఆవిష్కరించారు. భారత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైందని, యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను, దేశభక్తిని, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను పెంపొందించడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం విద్య, వైద్య వ్యాపారాన్నిఅరికట్టాలన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్యంపై దాడి అని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి, యువకులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సిపిఐ నేతలు రాఘవపురం వినయ్, కంబాల వెంకటేష్, పేరబోయిన పెంటయ్య, బంగారు, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, గుండు వెంకటేష్, ముక్కెర్ల పెంటయ్య, అనంతుల నరసింహ, పాకలపాటి రాజు, పేరబోయిన సత్యనారాయణ, రావుల శ్రీను, ఒంటెద్దు సంజీవ, శెట్టి నరసింహ, కంబాల సత్యం, సంఘీ అరవింద్, రాజేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన

జయభేరి, యాదగిరిగుట్ట, జులై 30:

యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో మహిళలు,చిన్నారుల భద్రతపై సీఐ భాస్కర్ అవగాహన కల్పించారు. గురువారం రామాజీపేట గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ప్రయాణించే సమయంలో ప్రయాణ వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాలకు వీలైనంత వరకు వెళ్లకుండా ఉండాలని, స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకోవాలన్నారు. అత్యవసర నెంబర్ ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, వేధింపులు, హింస, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శపై అవగాహన కల్పించాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. అపరిచితులతో వెళ్లకూడదని, బహుమతులు, ఆహారం తీసుకోవద్దని, చిన్నారుల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితులు వస్తే ఎవరిని సంప్రదించాలో వారికి తెలపాలని సూచించారు. ఆయన వెంట ఎస్సైలు యాదయ్య, ఇంద్రారెడ్డితో పాటు పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుకు భారీ వరద

- 12గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- ప్రాజెక్టు ఇన్ ఫ్లో 91 వేల క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 81 వేల క్యూసెక్కులు



జయభేరి, దేవరకద్ర :

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు బుధవారం రాత్రి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు యోగ ప్రాంతాల్లో భారీ వర్షాలు రెండు రోజులుగా ప్రాజెక్టు లోకి వరద నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది. అంతేకాకుండా వర్షాలు కురుస్తుండడంతో గురువారం తెల్లవారుజామున ప్రాజెక్టు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 7.695 టీఎంసీల నీటిమట్టం వచ్చి చేరింది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 91 వేల క్యూసెక్కులు. అవుట్ లో 81 వేల క్యూసెక్కులు. ఎగువ, దిగువ జూరాల విద్యుత్ కేంద్రాల నుంచి 12 యూనిట్లతో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల కూడా కొనసాగుతుంది. ప్రాజెక్టులో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో జూరాల నిండుకుండను తలపిస్తుంది. నీటి రాకతో రైతుల ఆనందం వ్యక్తం అవుతుంది.



## నేడు వాసవి మాత ఆలయంలో సహస్రనామ పారాయణం

- జరుగనున్న సామూహిక కుంకుమార్చన

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆషాడ మాసం మూడవ శుక్రవారం 4 వ బృందం అయినా బెల్లూరి వెంకటేశ్వరమ్మ బృందం ఆధ్వర్యం ఉదయం 8:30 గంటలకు ఆ బృందం సభ్యులు అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7:00 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన, 7:30గంటలకు లలితా సహస్రనామ పారాయణ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. 9:00 గంటలకు తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. బెల్లూరి వెంకటేశ్వరమ్మ బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు.కావున ఆర్యవైశ్యులందరూ ఈ పూజా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుల కల్వ కన్నయ్య శెట్టి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, జిల్లా పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరి కాంత్ కోరారు. ముఖ్యంగా భక్తులతో పాటు పూజా కార్యక్రమాలలో పాల్గొనే బృందం సభ్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలని వారు కోరారు.

## గురుకుల డిగ్రీ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థినుల అదృశ్యం

జయభేరి, మహబూబాబాద్ :

పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థినుల అదృశ్యం అయ్యారు. దాంతో కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టారు. విద్యార్థినుల తల్లిదండ్రులు అందోళనలో వున్నారు.

## ప్రతీ పోలీస్‌స్టేషన్ ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా ఉండాలి

- శాంతి భద్రతలకు తావులేకుండా విధులు నిర్వహించాలి
- యాదగిరిగుట్ట సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అకాంక్ష్ యాదవ్

జయభేరి, యాదగిరిగుట్ట :



ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా ప్రతీ పోలీస్ స్టేషన్ ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అకాంక్ష్ యాదవ్ సూచించారు. గురువారం యాదగిరిగుట్ట సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ నిర్వహణ, పరిపాలనా విధానాలు, నేరాల నమోదు, దర్యాప్తు పురోగతితో పాటు వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా యాదగిరిగుట్ట సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి, రాజాపేట, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ హౌస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, బీట్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీ, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల నివారణ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా ఉండాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి శాఖా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట యాదాద్రి జోన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్‌గౌడ్, యాదగిరిగుట్ట సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి, రాజాపేట, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

- యాదగిరిగుట్ట మండల వ్యవసాయాధికారిణి సుధారాణి

జయభేరి, యాదగిరిగుట్ట :



ఎల్‌నినో ప్రభావంతో సాధారణ వర్షాపాతం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నయ పంటలను ఎంచుకోవాలని యాదగిరిగుట్ట మండల వ్యవసాయాధికారిణి ఐ.సుధారాణి సూచించారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలోని రైతు వేదికలో కన్నాయి రోజాదర్శన్ అధ్యక్షతన ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ రైతులు లభ్యతలో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని వర్షాధార పంటల సాగుకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర వ్యవసాయ, వాతావరణ శాఖల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా రాష్ట్రస్థాయి ఎల్‌నినో కంటింజెన్సీ ప్లాన్ 2026 ను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదంతో పాటు విద్యుత్ ఉత్పత్తి తగ్గవచ్చని, బోర్లు, బావుల కింద వరి సాగును వీలైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు. వరికి బదులుగా తక్కువ కాలపరిమితిలో చేతికి వచ్చే, ఎండ తీవ్రతను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, కందులు, ఉలవలు, ఆముదం, నువ్వులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు వంటివి సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి విరన్ కుమార్, సైదాపురం గ్రామ ఉప సర్పంచ్ దుంబాల వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మన్యంకొండ హుండీ ఆదాయం 50.22 లక్షలు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి హుండీ పరంగా రూ.50 లక్షల 22 వేల 837ల ఆదాయం వచ్చింది. దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, హుండీ పర్యవేక్షణ అధికారి నిత్యానంద చారి, దేవరకద్ర ఎస్ బి ఐ బ్యాంక్ సిబ్బందితో పాటు మహబూబ్ నగర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి



జయభేరి, తుర్కపల్లి, జూలై 30 :

రైతులు ఆరుతడి పంటలను వేయాలని పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమాలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలోని రైతు వేదిక నందు ఎల్ నీనో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన విత్తనమేల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం సాధారణము కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. రైతులు అధికరణీటి అవసరం ఉన్న పంటలకు బదులు స్థానిక పద్ధతులను అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు స్వల్పకాలికంగా పండే కందులు, మినుములు, కూరగాయలు వేయాలని సూచించారు. విత్తనమేల కార్యక్రమంలో భాగంగా కంది, కూరగాయల విత్తనాలను రైతులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనిగట్ల సుదర్శన్, సర్పంచ్ సీతరాజు, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, రైతులు పాల్గొన్నారు

## సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం



జయభేరి, మేడ్చల్:

సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీఎంఆర్‌సీఈటీ)లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ ఇన్వెస్టిచర్ సెరిమనీ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను అధికారికంగా చేపట్టారు. కౌన్సిల్ సభ్యులకు గుర్తింపు కార్డులు, హోదాకు ప్రతీకగా అధికార చిహ్నాలను అందజేసి నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సీఈఓ అభినవ్ రెడ్డి విద్యార్థి నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత సేవ, విలువలతో కూడిన కార్యాచరణ ద్వారానే సమాజంలో గుర్తింపు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నూతన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు నిజాయితీ, అంకితభావం, ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థి సమాజానికి సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయభేరి, శాయంపేట :

శాయంపేట మండలం, సూర్య నాయక్ తండా గ్రామంలో స్థానిక గిరిజనులు తమ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ఘనంగా నిర్వహించిన తీజ్ వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదర, సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి,గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో కలిసి వేడుకల్లో పాల్గొని వారితో కలిసి తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు జవాబుదారితనంతో మసులుకోవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- చిన్నచింతకుంట మండల సర్వసభ్య సమావేశం

జయభేరి, దేవరకద్ర :



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పని చేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచించారు.చిన్న చింతకుంట మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఆర్అండ్‌బీ, ఉద్యానవన, ఎక్సైజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, వెటర్నరీ తదితర అన్ని శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జియంఆర్ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ప్రభుత్వ పథకాల సంబంధించి సర్పంచులతో చర్చించి, సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ శాఖ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతగానో మెరుగుపరిచింది, తద్వారా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ చాలా శాతం పెరిగాయి అన్నారు. ఉపాధి హామీ పథకంకు సంబంధించి, నూతన VBG RAM G పనులపై అధికారులు సర్పంచ్ లకు అవగాహన కల్పించాలని సూచించారు. సర్పంచ్ లతో చర్చించి, ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలి, రాబోయే సీజన్ ను దృష్టిలో ఉంచుకుని, మెడిసిన్ (డ్రగ్స్)ను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి, త్వరలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్, AB స్విచ్లు, పోల్స్ తదితర విద్యుత్ ఉపకరణాలు వస్తున్నాయన్నారు. మండలాల వారిగా ఆ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పశువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా అందించాలి,అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలు, మండల కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణ పనులను, నిర్ణీత గడువులో పూర్తి చేయించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించి, రైతులకు ఉద్యానవన పంటల గురించి అవగాహన కల్పించి, ఉద్యాన పంటల సాగును మరింతగా పెంచేలా హార్టికల్చర్ అధికారులు పనిచేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ గౌస్ బాబా ఉర్సు వేడుకలు ప్రారంభం

- సాంప్రదాయ రీతిలో గుసూల్ షరీఫ్
- నేడు గందోత్సవం

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజరత్ ముహమ్మద్ గౌస్ బాబా దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. గత 6 సంవత్సరాలుగా గౌస్ బాబా దర్గా ఉరుసు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉరుసు వేడుకలను గురువారం ప్రారంభించారు. ఆగస్టు 2 వరకు ఈ ఉర్సు వేడుకలు జరగనున్నాయి. ఈ ఉరుసు వేడుకలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఉర్సు వేడుకలకు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఉర్సు వేడుకల మొదటి రోజు దర్గాలోని బాబా సన్నిధిలో గుసూల్ షరీఫ్ కార్యక్రమాన్ని భక్తశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా దర్గాను సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగు రంగు విద్యుత్ బల్బులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఉరుసులో భాగంగా ఈనెల 31న గందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బాబా గంధాన్ని స్థానిక పట్టణ పురవీధుల గుండా భారీ ఎత్తున ఊరేగిస్తారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దేవరకద్రకు తరలివస్తారు. దీనికిగాను సాహెబ్ మురీద్ ల సౌకర్యార్థం దర్గా వద్ద నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 1న ఉదయం 6 గంటలకు ఖత్మే కురాన్ కార్యక్రమంతో బాబా ఉరుసు వేడుకలు ముగుస్తున్నట్లు ఉరుసు నిర్వాహకులు సజ్జాదే నశీన్ మహమ్మద్ మక్దూమ్ బాబా తెలిపారు. ఈ కార్యక్రమానికి బాబా మురీద్ లు అధిక సంఖ్యలో హాజరై బాబా కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి వైదొలగాల

- బి ఆర్ ఎస్ పార్టీకి దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సూటి ప్రశ్న

జయభేరి, దేవరకద్ర :



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు వై దొలగాలని బీఆర్ఎస్ పార్టీని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రశ్నించారు. నర్సరీ నుంచి 12 వతరగతి వరకు బ్రేక్ఫాస్ట్ ఇస్తున్నందుకా, టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా, ఐటీఐలను ఏటీసీలుగా మార్చినందుకా? ఎందుకు రాజీనామా చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.ముఖ్య మంత్రిగా, రాష్ట్రంలో సంక్షేమం ,అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తూనే విద్య శాఖ మంత్రిగా మంచి పర్ఫామెన్స్ ఇస్తున్నందుకు రేవంత్ రెడ్డి విద్యాశాఖకు రాజీనామా చేయాలా.. అని అన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చినందుకా, నర్సరీ నుంచి 12 వతరగతి వరకు బ్రేక్ఫాస్ట్ ఇస్తున్నందుకా, ఎందుకు రాజీనామా చేయాలని ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులను సూటిగా ప్రశ్నించారు. టీచర్ల నియామకం,పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా, విద్యార్థులకు స్కిల్స్ అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినందుకా, ఎందుకు మీరు చేయని సంక్షేమాన్ని అందిస్తున్నందుకా.. ఎందుకు అని ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు.విద్య నైపుణ్యం కాదు.. విద్యతో పాటు నైపుణ్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఇంగ్లీష్ ఒక్కటే ముఖ్యమనుకుంటుంటే చైనా ప్రపంచాన్ని ఎలా శాసిస్తోంది.25 ఏళ్లు అమెరికా వైపు చూశాం... ఇప్పుడు ఫోకస్ పెట్టాల్సింది జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి దేశాలపై ఆ దేశాలలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కావున ముఖ్యమంత్రి ఆదిశగా అడుగులు వేయాలన్నారు. 12 వ తరగతి తర్వాత విద్యార్థికి ప్రపంచంపై సంపూర్ణ అవగాహన ఉండాలి.విద్యార్థుల్లో ఆ అవగాహన పెంపొందిచాల్సింది ఉపాధ్యాయులే అని సూచించారు. ఉపాధ్యాయులకు నేను ఒకటే సూచన చేస్తున్నా,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది అని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు మీ సమస్యలపై కాదు.. విద్యార్థుల సమస్యలపై కొట్లాడండి.మనమందరం కలిసి ప్రపంచ దేశాలు మనవైపు చేసేలా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దు దామన్నారు. ఒక ఐదేళ్లు సమాజం కోసం, తరతరాల భవిష్యత్ ను మార్చేందుకు ప్రతిజ్ఞ పూనండి అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పనిచేయండి.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల

జయభేరి, సైదాపూర్ :





కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ దుద్దెనపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో వర్షాన్ని లెక్కచేయకుండా మహిళలు కొత్త కొండలలో వండిన నైవేద్యం పసుపు కుంకుమ గాజులు చీరలను అమ్మవారికి సమర్పించి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధతో వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయరాజ శేఖర్ పాల్గొని వారిని ఒక చక్కటి మార్గంలో భక్తి శ్రద్ధలతో తను కూడా పాల్గొనడం జరిగినది.



## సారూ మాకు జీతాలు ఇవ్వరా?

- నక్క కుమారస్వామి, ఏపిఓ ల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.
- జీతాలు లేక అల్లాడుతున్న ఉపాధి హామీ ఉద్యోగులు
- కమీషనర్ ఆఫీస్ లోని సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్నా ఉద్యోగులు
- మూడు నెలలుగా జీతం కోసం ఎదురు చూస్తున్న సిబ్బంది కుటుంబాలు
- సమయానికి జీతాలు ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలంటున్నా ఉద్యోగులు

జయభేరి, పరకాల, జులై 30:

విబిజి రాంజీ (ఉపాధి హామీ) పథకంలో పని చేసే 3900 మంది ఉద్యోగులు ఏ పి ఓ, ఈ సి, టీ ఏ, సి ఓ ఎస్, ఎఫ్ ఏ లు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా సమానంగా ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వమని పలుమార్లు చెప్పిన కమీషనర్ ఆఫీసులో ఫైనాన్స్ సెక్షన్ లో పనిచేసే అధికారులు సాంకేతిక కారణాలు చూపుతూ నిర్లక్ష్యం చేస్తున్నారు. 3900 మంది ఉద్యోగులు గత మూడు నెలలుగా జీతాలు లేకుండా పనిచేస్తూ వారు ఇబ్బందులకు గురవుతు మనోవేదన చెందుతున్నారు. ఇంటి అద్దె, పిల్లలకు స్కూల్, కాలేజి ఫీజులు కట్టలేక, పుస్తకాలు కొనలేక, బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోయి ఇతరు ఋణాలు రావడం లేదు. రోజు ఆఫీసుకు వెల్లడానికి పెట్రోల్ కోసం డబ్బులు లేక అప్పులు చేసి ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లను మాత్రం పూర్తి చేస్తు ప్రగతి చూపుతూ ఉపాధి హామీ పథకాన్ని దేశంలో మన రాష్ట్రాన్ని ముందంజలో ఉంటే విధంగా శ్రమిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలసిరి" కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం శ్రమిస్తున్నారు. జీతాల విషయంలో ఆర్డి మినిష్టర్ సీతక్క కి పలు మార్లు విన్నవించుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి, మంత్రి, ఆర్ డి కమీషనర్ లు కూడా ఉద్యోగస్తులకు సమయాని జీతాలు ఇవ్వాలని ఆదేశాలు జారి చేసినా కమీషనర్ ఆఫీస్ ఫైనాన్స్ సెక్షన్ లో పనిచేసే సంబంధించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. సాంకేతిక కారణాలు చూపుతూ ఉద్యోగస్తులకు రావలసిన జీతాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురిచేస్తున్నారు. ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు రావాల్సిన జీతాలు వెంటనే విడుదల చేసి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## బాల కార్మికులతో పనులు

జయభేరి, మేడిపల్లి :




బాకారం అరుణ్ మహేష్ (38), తండ్రి స్వామి, వృత్తి వ్యాపారం, గాంధీనగర్, ఉప్పల్, అనే వ్యక్తి పీర్జాదిగూడలో శ్రీ బాలాజీ సిమెంట్ బ్రిక్స్ పేరుతో సిమెంట్ బ్రిక్స్ తయారీ షెడ్‌ను నిర్వహిస్తున్నాడు. సదరు వ్యక్తి తన సిమెంట్ బ్రిక్స్ తయారీ ప్లాంట్ లో బాల కార్మికులను పనిలో నియమించినందుకు 2024 సంవత్సరంలో ఒక కేసు జూలై-2026లో మరో కేసు నమోదు చేయబడినవి. అదేవిధంగా, 2025 సంవత్సరంలో మరో కేసు నమోదు చేయబడింది. పై కేసులన్నీ ప్రస్తుతం గౌరవ న్యాయస్థానంలో విచారణలో (Pending) ఉన్నాయి. అయినప్పటికీ, పై కేసులు నమోదైన తరువాత కూడా సదరు వ్యక్తి తన ప్రవర్తనలో ఎటువంటి మార్పు చేసుకోకుండా తన సిమెంట్ బ్రిక్స్ తయారీ షెడ్‌లో బాల కార్మికులను నియమించి పనులు చేయిస్తున్నాడు. కావున, సదరు వ్యక్తి కార్యకలాపాలు, కదలికలను నిరంతరం గమనిస్తూ, భవిష్యత్తులో చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టుటకు అతనిపై మేడిపల్లి PS సస్పెక్ట్ షీట్ తెరవడం జరిగినది.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

■ సమావేశంలో మాట్లాడుతున్న చాడ భాస్కర్ రెడ్డి

జయభేరి, తుర్కపల్లి, జూలై 30 :




బాలవికాస ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలో బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ నిర్మాణంలో భాగంగా గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ 4 శతాబ్దాలుగా సామాజిక అభివృద్ధి పథకాలను చేపడుతూ పథకాల నిర్వహణకు ముందు జననిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాల్లో స్థిరమైన మార్పును అభివృద్ధిని సాధిస్తూ, కులమత, వర్గాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో పథకాలను రూపొందిస్తూ, వ్యక్తిగత సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ ప్రజలే నాయకులుగా యాజమాన్యులు గా లబ్ధిదారులుగా పథకాల నిర్వహణలోనూ కొనసాగింపులో జననిర్మాణమే ధ్యేయంగా సుస్థిర అభివృద్ధికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రజల్లో అవగాహన ఉంటే ఆలోచన ఉంటుందని, ఆలోచన బాగుంటే ఆచరణ బాగుంటుందని, ఆచరణలు బాగుంటే అభివృద్ధి బాగుంటుందని, మహిళా అభివృద్ధి, మంచి నీటి పథకాలు, రైతులకు సేద్యం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు వంటి అనేక పథకాలను నిర్వహిస్తూ ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం ద్వారా గ్రామాల్లో స్థిరమైన మార్పును జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతిగాంచిన గంగదేవిపల్లి నమూనాలో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సంస్థ కృషి చేస్తుందని అన్నారు. బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ మంజుల మాట్లాడుతూ ఆదర్శ గ్రామం అంటే రోడ్లు, భవనాలు, నిర్మించుకోవడం కాదని, వినూత్న కార్యకలాపాలను చేపడుతూ క్రమశిక్షణతో గ్రామ ప్రజలందరూ కట్టుబాట్లు, నియమాలు పద్ధతులు పెట్టుకొని వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట, ఒకే బాట, ఐక్యంతో ఉంటే ఆదర్శ గ్రామం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఒగ్గు మధు, బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ రమేష్, దెవలప్మెంట్ ఏజెంట్ కృష్ణవార్డు సభ్యులు పసుపుల కనకయ్య, అంకనపల్లి శ్రీలత బంగారు రెడ్డి, పసుపుల కనకయ్య, నీళ్ల మమతా దుర్గయ్య, గ్రామస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లంబాడా సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

■ కౌన్సిలర్ హప్పావాత్ వెంకటేష్

■ తుర్కపల్లి తండాలో ఘనంగా తీజ్ పండుగ సంబరాలు

జయభేరి, మేడ్చల్:

బంజారా సమాజం ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అలియాబాద్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ హప్పావాత్ వెంకటేష్ అన్నారు. గురువారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కపల్లి 1వ వార్డులో బంజారా సంప్రదాయ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని తీజ్ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పంటల సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కౌన్సిలర్ హప్పావాత్ వెంకటేష్ మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విశిష్టమైన పండుగ అని అన్నారు. మన ఆచార వ్యవహారాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నేటి యువత తమ మూలాలను మరువకుండా లంబాడా సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాదె వెంకటేష్, కైరా గణేష్, మహమ్మద్ యూసుఫ్ బాబా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తండా పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమ్మ పేరిట ఒక మొక్క నాటే కార్యక్రమం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ అమ్మపై ఉన్న ప్రేమను చాటుకునే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మా కె నామ్ ఫర్ ఏక్ పేడ్ (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) లో NCC విభాగం ఆధ్వర్యంలో NCC CTO & వైస్ ప్రిన్సిపాల్, NCC క్యాడేట్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ తల్లికి గౌరవం పర్యావరణానికి రక్షణ ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని పర్యావరణాన్ని కాపాడడంలో యువత ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, డాక్టర్ వి.మకట్లాల్ ఎన్సిసి క్యారెట్ లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

■ పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో, స్థానిక కూటమి నాయకులు

జయభేరి, పరవాడ:



పరవాడలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఒకటో తేదీకి రెండు రోజులు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇందులో భాగంగా గ్రామంలో డయాలసిస్ తో బాధపడుతున్న వంటాకుల నాగరాజుకి కొత్తగా మంజూరైన డయాలసిస్ పింఛన్ రూ. 10,000/ లను కూటమి నాయకులు అందజేశారు.డయాలసిస్ పింఛన్ సొమ్ము అందుకున్న లబ్ధిదారుని కుటుంబం కష్ట కాలంలో తమకు అండగా నిలబడినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి నాయకులతో కలిసి పరవాడ మండల ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లికార్జునరావు లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కూండ్రపు సోమునాయుడు,పైల రామచంద్రరావు,బొద్దపు అయ్యబాబు,గండి మహేష్,సచివాలయ సిబ్బంది నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కలపాకలో ఇంటింటికి టీడీపీ రెండేళ్ల సంక్షేమంపై ప్రచార కార్యక్రమం



జయభేరి, పరవాడ:

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగిరెడ్డి చిన్నారావు నాయకత్వం వహించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు సూచనలు తెలుసుకుని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నంబాల రమేష్, బంధం సోమనాయుడు, ఈపు కనకారావు, బంధం రమణ, చట్టి నూకరాజు, బంధం తాతాలు, బంధం అప్పారావు, బంధం చిన్నారావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# NHC సెంటర్ కు సెర్ప్ నుండి టెక్నికల్ టీమ్ మెంబెర్స్ ఇన్స్పెక్షన్



జయభేరి, చందంపేట :

చందంపేట మండలం NHC సెంటర్ కు సెర్ప్ నుండి టెక్నికల్ టీమ్ మెంబెర్స్ వారు ఇన్స్పెక్షన్ రావడం జరిగింది.అలాగే పేరెంట్స్ మీటింగ్ కూడా హాజారు కావటం జరిగింది. రికార్డ్స్ చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. రమేష్ టీమ్, ప్రొఫెషనల్స్ Dr సంధ్య , మంజుల, APM, CC యాక్టివిస్ట్ సుజాత ,CBR వర్కర్, సెంటర్ పిల్లలు,పేరెంట్స్ హాజరుకావటం జరిగింది.

# గ్రామంలో టీడీపీ డోర్ టూ డోర్ రెండేళ్ల అభివృద్ధి సంక్షేమలపై ప్రచారం

జయభేరి, పరవాడ:



పరవాడ మండలం భరణికం గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా ప్రారంభించడం జరిగింది.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారుఅలాగే ప్రజలు చెప్పిన సమస్యలు, సూచనలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసమే తమకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది అని అన్నారు.పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూత్ పరిధిలో ప్రతిరోజూ కనీసం 50 కుటుంబాలను సందర్శించి వారి వివరాలను మై టిడిపి యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ 11 ఇంచార్జీ బొండా తాతారావు,మండల మహిళా ఉపాధ్యక్షురాలు దాట్ల బంగారుమణి,జనసేన సీనియర్ నేత పెదిశెట్టి రామారావు, బూత్ ఇంచార్జ్ నేతల సోమేష్, బిజెపి నాయకులు పెదిశెట్టి వెంకట సత్యారావు,మండల బీసీ సెల్ మెంబర్ పిల్లి శివ శేఖర్,పార్టీ కార్యకర్తలు బొండా భీము నాయుడు,రెడ్డి శంకర్రావు, వసనశెట్టి మాణిక్యాలరావు,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ ని కలిసిన పైల



జయభేరి, పరవాడ:

విశాఖపట్నం కోస్టల్ జర్నలిస్ట్ విమానాశ్రయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు పైల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని, పార్టీ బలోపేతం సంస్థాగత వ్యవహారాలు, మాడుగుల నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు.అనంతరం పైల శ్రీనివాసరావు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# భారీ వర్షా లు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండండి

■ ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన



జయభేరి, దేవరకద్ర :


ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ గురువారం ప్రజలకు సూచించారు. వాగులు, కాలువలు, నదులు రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్ళరాదన్నారు.నాలాలు, వాగులు ప్రవహిస్తున్న రహదారులు, రోడ్లు దాటరాదన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాలు కింద ఉండరాదన్నారు. కరెంటు స్థంభాలు ముట్టుకోరాదన్నారు. వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైతేనే ప్రయాణాలు చేయాలన్నారు.వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకొని మనల్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం

■ ప్రజా సమాచార అధికారికి రూ.10,000 జరిమానా విధించిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్

జయభేరి, దేవరకొండ :





Telangana Information Commission
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan (Old ACB Building),
Mojam-jahi-Market, Hyderabad – 500001.
Phone: 040-24740665

NOTICE

Appeal.No. 10382/SIC-MP/2026 Date: 15-07-2026

Ref: - 1. 6(1) Application dated 28-01-2026 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated 05-03-2026 filed before the 1st Appellate Authority.
&&&

Whereas Sri Korra Kishan Naik has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on the 27th Day of July, 2026 at 10.30 am

A. The Respondent is hereby directed to appear in person before the Commission at 10.30 am on 27th Day of July, 2026 in Court Hall-2, Ground Floor, Telangana Information Commission, Hyderabad, along with written affidavits containing:

(i) the action taken (point wise) on 6(1) application / 19(1) appeal.

(ii) copies of information furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.

(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects; and

(iv) the Respondent shall produce a copy of the 4(1) (b) data and Register-I & II for the perusal of State Information Commission.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

(i) points for which information is not furnished; and

(ii). Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.

Given under the seal of the Telangana State Information Commission on this, the 15th day of July, 2026

Encl: - (i). 6(1) application; (ii). 19(1) 1st appeal; (iii). 19(3) 2nd appeal; (iv). Blank Affidavit form

హైదరాబాద్ సమాచార హక్కు చట్టం-2005 (RTI Act-2005) అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజా సమాచార అధికారిపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ (SIC) కఠిన చర్యలు తీసుకుంది. చట్టం నిర్దేశించిన గడువులోగా సమాచారాన్ని అందించకపోవడంతో సంబంధిత ప్రజా సమాచార అధికారి (PIO)కి రూ.10,000 జరిమానా విధిస్తూ రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీమతి మొహ్సిన్ పర్వీన్ ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని పోల్కంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహానికి సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం దరఖాస్తు ద్వారా కోరినప్పటికీ, ప్రజా సమాచార అధికారి చట్టబద్ధమైన 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వలేదు. సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి కి మొదటి అప్పీల్ చేసిన సమాచారం రాలేదు . దీంతో సమాచార హక్కు చట్టం ప్రకారం ద్వితీయ అప్పీల్ దాఖలు చేయబడింది. ఈ మేరకు అప్పీల్ నెం. 10382/SICMP/2026పై సోమవారం (27072026) హైదరాబాద్‌లోని M.J.మార్కెట్ సమీపంలో ఉన్న సమాచార హక్కు భవన్, కోర్టు హాల్-2లో విచారణ నిర్వహించారు. ఈ విచారణకు అప్పీలుదారుగా రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (RTIAS) రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ స్వయంగా హాజరై తమ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా ప్రజా సమాచార అధికారి నిర్లక్ష్య ధోరణిపై రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీమతి మొహ్సిన్ పర్వీన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రజా సమాచార అధికారి ప్రజలకు సకాలంలో సమాచారాన్ని అందించడం చట్టబద్ధమైన బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించడం చట్ట ఉల్లంఘనతో సమానమని ఆమె స్పష్టం చేశారు. ప్రజా సమాచార అధికారి ఎటువంటి సముచిత కారణం లేకుండా సమాచారాన్ని అందించకపోవడం వల్ల దరఖాస్తుదారుడి హక్కుకు భంగం కలిగిందని కమిషన్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రజా సమాచార అధికారిపై రూ.10,000/ జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, విధించిన జరిమానా మొత్తాన్ని వారం రోజుల్లోగా చెల్లించాలని, అలాగే అప్పీలుదారు కోరిన పూర్తి సమాచారాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా, ఆలస్యం చేయకుండా అందజేయాలని సంబంధిత అధికారిని కమిషన్ ఆదేశించింది. ఈ సందర్భంగా RTIAS రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలనను అందించే అత్యంత శక్తివంతమైన చట్టమని పేర్కొన్నారు. సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసే లేదా ఆలస్యం చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే హక్కును నిర్లక్ష్యం చేసే అధికారులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కఠిన వైఖరిని అవలంబిస్తోందని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ నిర్ణయం పారదర్శకంగా నిలుస్తుందని న్యాయ నిపుణులు, సమాచార హక్కు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# గుడిపల్లి గ్రామ పంచాయతీనీ ఆకస్మిక తనిఖీ



జయభేరి, గుడిపల్లి :

దేవరకొండ DLPO శంకర్ నాయక్ గుడిపల్లి గ్రామ పంచాయతీనీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది గుడిపల్లి గ్రామ పంచాయతీ లో రికార్డు లు తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి కి రికార్డు ల పర్యవేక్షణ పై ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ నర్సరీ కూడా తనిఖీ చేయడం జరిగింది వన మహోత్సవం లో భాగంగా మొక్కల ఫిట్టింగ్ ప్లాంటింగ్ సూచనలు చేయడం జరిగింది. గ్రామములో VBG RAMG పథకం లో జల సిరి కార్యక్రమం లో భాగంగా ఫారం పాండ్ పనులను పరిశీలించి. నీటి ప్రాముఖ్యత వర్షపు నీటిని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలు గ్రామ ప్రజలకి అధికారులకు అమూల్యమైన సందేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మండల ఎంపీడీఓ అజీమ్, ఇంచార్జ్ MPO,APO, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్,ఫీల్డ్ అసిస్టెంట్,వీబీజీ రామ్ జీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## అప్పట్లో కుర్రాళ్ల కలల రాణి..

ఒకప్పుడు 90వ దశకం కుర్రాళ్ల కలల రాణి. 15 ఏళ్ల వయసులో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు.. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. 1992లో సూపర్ హిట్ చిత్రంతో ఆమె కెరీర్ మారిపోయింది. తనే హీరోయిన్ రంభ. వినీత్ సరసన సర్గం సినిమాతో కథానాయికగా పరిచయమైంది. 1993లో రాజేంద్ర ప్రసాద్ జోడిగా ఆ ఒక్కటి అడక్కు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. సినిమాల్లో హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ పాటలతో అదరగొట్టింది. అప్పట్లోనే గ్లామర్ ప్రపంచంలో ఓ వెలుగు వెలిగింది. అల్లు అర్జున్ నటించిన దేశముదురు సినిమాలో స్పెషల్ పాటతో రచ్చ చేసింది. చివరిగా 'పెన్ సింగం' చిత్రంలో నటించిన రంభ, 2010లో కెనడియన్ వ్యాపారవేత్త ఇంద్రకుమార్ పద్మనాభన్‌ను వివాహం చేసుకుని విదేశాల్లో స్థిరపడింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెళ్లి తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న రంభ.. ఇప్పుడిప్పుడే సోషల్ మీడియా ప్రపంచంలో యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు బుల్లితెరపై పలు రియాల్టీ షోలలో సందడి చేస్తుంది. 2017లో విజయ్ టీవీలో ప్రసారమైన 'కింగ్ ఆఫ్ జూనియర్' షోలో ఆయన న్యాయనిర్ణేతగా పాల్గొంది. ఇదిలా ఉంటే.. టీవీతోపాటు అటు సినిమాల్లోనూ రంభ రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఒక ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైన నిర్మాత థాను, వేదికపై రంభ గురించి ప్రస్తావిస్తూ, "రంభకు 2000 కోట్ల రూపాయల విలువైన ఆస్తి ఉంది.



## కుర్రాళ్లను కట్టిపడేసిన సినిమా..

### ఆహాలో స్ట్రీమింగ్‌కు వచ్చేసిన దీవానా..

కొత్త కొత్త సినిమాలు అటు థియేటర్స్ లోనూ ఇటు ఓటీటీల్లోనూ సందడి చేస్తున్నాయి. థియేటర్స్ లోవిడుదలైన నెలరోజులకు ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను డబుల్ ఎంటర్టైన్ చేస్తున్నాయి నయా మూవీ. ఇక ఇప్పుడు ఓ సరికొత్త యూత్ ఫుల్ ఎంటర్టైనర్ ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఆ సినిమా మరేదో కాదు లేటెస్ట్ సూపర్ హిట్ దీవానా. ప్రేమకథల్లో కొత్తదనం, మంచి ఫీల్ ఉంటే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. అందుకే దర్శకులు తరచూ ఇలాంటి ప్రయత్నాలు చేస్తుంటారు. సరిగ్గా ఇలాంటి ఓ స్వచ్ఛమైన ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమా దీవాన. హర్షిత్ రెడ్డి, స్నేహా మణిమేఘలై ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా ఈ సినిమాను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఈ అందమైన ప్రేమకథ చిత్రం దీవానా ప్రేక్షకులను ఆకట్టుకుంది. జూన్ 19న థియేటర్స్ లో విడుదలైన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఈ సినిమాలోని పాటలు కూడా ఆడియన్స్ ను మెప్పించాయి. చాలా మంది యూత్ ఈ సినిమాకు కనెక్ట్ అయ్యారు. దీవానా థియేటర్స్ లో హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాను ఓటీటీలో చూడటానికి ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు. ఆహా గోల్డ్ యూజర్స్ ఈ సినిమాను ఒక్క రోజు ముందుగానే అంటే నిన్ననే ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేశారు. ఇక ఇప్పుడు నార్మల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది దీవానా.. ఈ రోజు (31 నుంచి) అందుబాటులోకి వచ్చేసింది. మారేందుకు ఆలస్యం ఈ సినిమాను ఆహాలో ఫ్యామిలీతో పాటు చేసి ఎంజాయ్ చేయండి. ఇక ఈ సినిమాలో బాధ్యత లేని యువకుడిగా, ఆ తర్వాత ఎమోషనల్ సీన్స్‌లో హర్షిత్ రెడ్డి తన నటనతో ఆకట్టుకుంటాడు. రెండు షేడ్స్ లో తన నటనతో ఆకట్టుకున్నాడు. అమూల్య పాత్రలో స్నేహా మణిమేఘలై అందంతో పాటు అద్భుతమైన నటనతో మెప్పించింది. ఈ సినిమాను అస్సలు మిస్ అవ్వకండి.

## సెప్టెంబర్ నుంచి రంగంలోకి?



కాకినాడ పోర్ట్‌లో 'ఎన్‌బీకే 111'(వర్కింగ్ టైటిల్) షూటింగ్ జరుగుతుండగా అగ్ర కథానాయకుడు బాలకృష్ణ ప్రమాదానికి గురై, గాయాలపాలైన విషయం తెలిసిందే. ఆయన మోకాలి శస్త్రచికిత్స విజయవంతం అయినట్టు వైద్యులు కూడా ప్రకటించారు. ప్రస్తుతం బాలయ్య షూటింగులకు దూరంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ కారణంగా ఆయన చేస్తున్న రెండు సినిమాల షెడ్యూల్స్ అనూహ్యంగా మారిపోయాయి. ఇప్పటికే 'ఎన్‌బీకే 111' షూటింగ్ చాలావరకూ పూర్తయింది. షూటింగ్ సజావుగా సాగితే ఈ దసరాకే సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ వైద్యులు బాలకృష్ణకు ఆరువారాల విశ్రాంతి సూచించడంతో షూటింగ్ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం బాలకృష్ణ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సెప్టెంబర్ రెండో వారం నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలుకానున్నట్టు తెలిసింది. మలినేని గోపీచంద్ దర్శకత్వంలో వెంకటసతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమా సమ్మర్‌లో విడుదల కానున్నట్టు సమాచారం. కొరటాల శివ, బాలకృష్ణ కాంబినేషన్ సినిమా విషయానికొస్తే..బాలకృష్ణ లేని సన్నివేశాలతో కొరటాల ఓ షెడ్యూల్‌ని ప్లాన్ చేశారట. ఈ లోపు ఆ షెడ్యూల్‌ని కొరటాల పూర్తి చేస్తారని వినికిడి.

## అమెజాన్ ప్రైమ్‌లో 'పోలీస్ కంప్లైంట్' మూవీ



హారర్‌యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'పోలీస్ కంప్లైంట్' చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జూన్‌లో థియేటర్లలో విడుదలై మంచి స్పందనతో పాటు సానుకూల సమీక్షలు అందుకున్న ఈ చిత్రం, ఈ శుక్రవారం (జూలై 31) నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగు, కన్నడ భాషల్లో దాదాపు 300 థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. విడుదలైన తొలి రోజు నుంచే హారర్, యాక్షన్, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. ప్రముఖ సినీ వెబ్‌సైట్లలోనూ, IMDbలోనూ మంచి రేటింగ్‌లు, పాజిటివ్ రివ్యూలు సొంతం చేసుకుంది. టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్‌పై హారర్, థ్రిల్లర్, యాక్షన్ అంశాలను వినూత్నంగా మిళితం చేస్తూ రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వివేది ప్రధాన పాత్రలు పోషించారు. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా నిర్మించగా, క్రియేటివ్ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు. వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లోనే తొలిసారిగా చేసిన ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. దానికి తోడు నవీన్ చంద్ర యాక్టింగ్ కూడా ప్రేక్షకులను అలరిస్తుంది.

ఈ చిత్రంలో "చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ" అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌ను హారర్ థ్రిల్లర్ రూపంలో దర్శకుడు సంజీవ్ మేగోటి ఆవిష్కరించారు. హారర్, మిస్టరీ, యాక్షన్ అంశాలను సమతుల్యంగా మేళవిస్తూ ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా తీర్చిదిద్దారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ కృష్ణకు నివాళిగా రూపొందించిన కృష్ణసాయి నటించిన ప్రత్యేక గీతం అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూఢనమ్మకాల నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని థ్రిల్లింగ్ కథనంతో చూపించిన 'పోలీస్ కంప్లైంట్' హారర్, యాక్షన్, థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు థియేటర్లలో మంచి అనుభూతిని అందించింది. ఇప్పుడు అదే ఉత్కంఠభరిత అనుభవాన్ని జూలై 31 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, కన్నడ భాషల్లో ఇంట్లోనే ఆస్వాదించే అవకాశం ప్రేక్షకులకు లభిస్తుంది.



## సైబర్ బాధితుల్లో బాలీవుడ్ నటి..

సైబర్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు క్యాంపెయిన్‌ను చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే పోలీసులు, అధికార యంత్రాంగం ఎంత అవగాహన కల్పించినా సైబర్ మోసాలకు ఫుల్ స్టాప్ పడటం లేదు. సామాన్యులు, అధికారులు, సెలబ్రిటీలు సైబర్ బాధితుల జాబితాలో చేరిపోతూనే ఉన్నారు. తాజాగా బాలీవుడ్ నటి కీర్తి కుల్హారి సైబర్ మోసానికి గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు నటి కీర్తి కుల్హారి మొబైల్ ఫోన్, క్రెడిట్ కార్డ్‌ను హ్యాక్ చేసి రూ. 2.4 లక్షలు దోచుకున్నారు. తన ఖాతా నుంచి డబ్బులు విత్ డ్రా కావడంతో అప్రమత్తమైన కీర్తి ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ స్కాం వెనుకున్న వ్యక్తులెవరో గుర్తించి డబ్బును రికవరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సైబర్ క్రిమినల్స్ ఇండియాలో ఎలా రెచ్చిపోతున్నారో..? తాజా ఘటన మరోసారి చెప్పకనే చెబుతోంది. పింక్, మిషన్ మంగళ్, యురి ది సర్జికల్ స్ట్రైక్స్, ఇందూ సర్కార్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది కీర్తి కుల్హారి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**